ఈనాడు
హైదరాబాద్
సోమవారం 4 ఫిబ్రవరి 2013 20 పేజీలు

EENADU DATE 04/02/2013

# ‘మహా’ సమాచారం తెలిసిందిలా...

## విద్యార్థులతో సందడిగా మారిన ఇన్‌కాయిస్

**నిజాంపేట:** ప్రగతినగర్‌లోని భారత జాతీయ మహాసముద్ర సమాచార సేవా కేంద్రం (ఇన్‌కాయిస్) విద్యార్థుల సందర్శనతో ఆదివారం కిటకిటలాడింది. సంస్థ 14వ వార్షికోత్సవం సందర్భంగా కేంద్రం పనితీరుపై అవగాహనకు పాఠశాలల విద్యార్థులకు అనుమతి ఇచ్చారు. విజ్ఞాన్ గ్లోబల్ స్కూల్ (మియాపూర్), తేజస్వి (హబ్సిగూడ), రాయల్ ఎడ్యుకేషనల్ అకాడమీ (దూద్‌బౌలి), ఇంపీరియల్ కాన్సెప్ట్ స్కూల్ (అన్నాయిరోడ్డు) తదితర పాఠశాలలకు చెందిన విద్యార్థులు తరలివచ్చారు. సంస్థ సంచాలకుడు సతీష్ షెనాయ్, సునామీ కేంద్రం ఇన్‌ఛార్జి తుమ్మల శ్రీనివాసకుమార్, పరిపాలనాధికారి కేకేవీఎస్ చారి పర్యవేక్షించారు.



సందర్శనకు వచ్చిన విద్యార్థులు